40

# ఇటీవల ఏ ఘటసర్పాలనైనా వధించావా?

## (12:7-12)

మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు, ఆఫ్రికాలోని కీకారణ్యంలో ఉన్న బ్రిటిష్ సైనిక సిబ్బందికి లండన్‌లో ఉన్న రక్షక మంత్రివర్గం రహస్యపు భాషలో ఒక సందేశం పంపింది. ఆ సందేశం ఏమంటే "యుద్ధం ప్రకటింపబడింది. మీ ప్రాంతంలో ఉన్న విదేశీ శత్రువులందరిని బంధించండి." మంత్రివర్గం వెంటనే ఈ జవాబు పొందింది: "ఆరుగురు బెల్జియన్లను, నలుగురు జర్మనీవారిని, నలుగురు ఫ్రెంచ్‌వారిని, యిద్దరు ఇటలీవారిని, ముగ్గురు ఆస్ట్రేలియావారిని, మరియు ఒక అమెరికావాడిని బంధించాం. మనం ఎవరితో యుద్ధం చేస్తున్నామో దయచేసి వెంటనే తెలియజేయండి."[1] మనం యుద్ధంలో ఉన్నప్పుడు, శత్రువు ఎవరో తెలిస్తే అది సహాయపడుతుంది!

మనం 12వ అధ్యాయం చదువనారంభించినప్పుడు, మన ఆత్మసంబంధమైన శత్రువు అపవాది – ఈ అధ్యాయంలో ఎర్రని మహాఘటసర్పంగా సూచింపబడ్డాడు. మన శత్రువు మహా దిట్టగాను, భయంకరుడుగాను, కలతచెందినవాడుగాను, మహా ఉగ్రుడుగాను ఉన్నట్టు చూచాం. ప్రతి సంఘటనలోను వాడు విఫలుడుగా చేయబడినందున, మన ప్రస్తుతపు పాఠంలో, వాని కలత, ఉగ్రత అధికమైనట్టు కన్పిస్తాడు. వాస్తవానికి, అపవాది ఓడింపబడిన శత్రువుగా మన లేఖన భాగంలో కన్పిస్తాడు – వాడు ఓడింపబడబోతాడు కాదు, వాడు యింతకు ముందే ఓడింపబడినవాడుగా కన్పిస్తాడు.

12:7–12లో, సాతాను యొక్క ఓటమి మొదట సింబల్స్‌లో చూస్తాం, తరువాత సుగీతములో ఉత్సవం చేయబడింది. సాతాను యొక్క (టెంపర్) పొదునుమీద వాని ఓటమి యొక్క ప్రభావం ఈ వచనాలలో చూపబడింది.

### అపవాది ఓటమి యొక్క నిజస్థితి (12:7-9)

లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది,

> అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. [2] మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధము చేయవలెననియుండగా ఆ ఘటసర్పమును దాని

దూతలును యుద్ధము చేసిరి గాని గెలువ లేకపోయిరి. గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి (7–9 వచనాలు).

### ఈ లేఖన భాగము చెప్పనిదేమి

ఈ లేఖన భాగం ఏమి ఉపదేశిస్తుందో చర్చించక ముందు అది ఏమి ఉపదేశించలేదో చూద్దాం. పడిపోయిన దేవదూతల థియోలజీని బోధించడం ఈ లేఖన భాగం యొక్క ఉద్దేశం కాదు.[3] "మానవ సృష్టికి ఎంతో ముందుగా మిఖాయేలుచే నడిపింపబడిన దేవుని దూతలు సాతానుతోను, వాని దూతలతోను పరలోకమందు యుద్ధం జరిగించారనే సుప్రసిద్ధమైన క్రైస్తవ కల్పితమైన (నిజముకాని) చిత్రమొకటుంది."[4] విస్తృతంగా అంగీకరింపబడిన ఈ సిద్ధాంతం మిల్టన్స్ *Paradise Lost*[5] అనే కావ్యం ప్రకటన 12నుండి కొన్ని ఆలోచనలను తీసికొని ప్రచారం చేసింది. H. L. Ellison యిలా అన్నాడు, "దీనికి లేఖన సంబంధమైన ఏ నిరూపణ లేదు, ఈ భాగంలో అసలే లేదు. ప్రకటనచే వర్ణింపబడి దాని పాఠకులకు ఆశ కలిగించే పరిధిలోనే వర్ణింపబడినది ఉంది."[6] Ray Summers యిలా కామెంట్ చేశాడు,

> ఈ పేరగ్రాఫ్ ప్రకటన సందర్భంలో వ్యాఖ్యానింపబడవలసిందే గాని తేటగా లేని పాత నిబంధన లేఖన భాగాల సంబంధంతోగాని, మిల్టన్ యొక్క పేరడైజ్ లాస్ట్ [*Paradise Lost*] సంబంధంతో గాని వ్యాఖ్యానించ కూడదు. అపవాది యొక్క అసలైన స్థితి మరియు వాని పడిపోయిన స్థితి యొక్క చారిత్రక వర్ణన కాదు; క్రీస్తును ఆయన ప్రజలను లయపరచాలనే అపవాది ప్రయత్నాల అపొకలిప్టిక్ రూప చిత్రమైయుంది.[7]

సాతాను యొక్క (ఆరెజిన్) ఆరంభాన్ని గూర్చి మనం ఆశ్చర్యపడవచ్చు, వివరాలు "రహస్యాల మధ్య" ఉండిపోయాయి (ద్వితీయోపదేశకాండము 29:29) వాటిని మనకు బయలుపరచడం యుక్తం కాదని దేవుడు తలంచియుంటాడు – ఒకవేళ మనం వాటిని గ్రహించలేమని ఆయన యిలా చేసియుండవచ్చు, అయితే మన రక్షణకు అది తప్పక అవసరమైయుండదు గనుక యివ్వకపోవచ్చు. ఈ అంశాన్ని గూర్చి యింకను నీకు అభిలాష ఉన్నట్టయితే, బైబిలు కొన్ని హింట్స్ యిస్తుంది, అవి యిక్కడ ఉన్నాయి:

దేవుడు సమస్తమును నిర్మించినవాడు గనుక, అపవాది దేవునిచే సృజింపబడినవాడై యుండాలి (ఎఫెసీయులకు 3:9). వాడొక ఆత్మసంబంధమైన జీవిగా సృజింపబడ్డాడు (ఎఫెసీయులకు 6:11, 12), ఒకవేళ దూతయై ఉండవచ్చు (2 కొరింథీయులకు 11:14). గర్వంచేత "శిక్షావిధిలో పడిపోయినట్టు" 1 తిమోతి 3:6 సూచిస్తుంది, కాని వివరాలు ఏవీ యివ్వబడలేదు. "ఆదినుండి వాడు నరహంతకుడని" యోహాను 8:44 అంటుంది. "అపవాది ఆదినుండి పాపము చేయుచున్నట్టు" 1 యోహాను 3:8 అంటుంది. విషాదకరంగా, "ఆది" అంటే, "వాడు సృజింపబడినతోడనే" అని అర్థమా, "వాడు

పాపము చేయ నారంభించినట్లని అర్థమా" లేక "మానవ ఉనికి ఆరంభమని" అర్థమా మనకు తెలియదు. చివరిగా, పడిపోయిన దూతలను గూర్చి బైబిలు మనకు తెలుపుతోంది (2 పేతురు 2:4; యూదా 6); కాని ఒకవేళ ఏదైనా ఉంటే, వారు అపవాదితో ఏ సంబంధం కలిగి ఉన్నారో బైబిలు చెప్పదు.[8]

మరోవిధంగా చెప్పాలంటే, మనలను వేధించడానికి సరిపోయినంత సమాచారం మనకుంది, కాని మన కుతూహలాన్ని సంతృప్తిపరచడానికి చాలినంత లేదు. మధ్య ఖాళీలను పూరించడానికి మనుష్యులు తమ ఊహలను ఉపయోగించారు. ఏది కాకపోయినా, గ్రహించవలసిందేమంటే – "సృష్టికి ముందు సాతానును వాని దూతలును పరలోకంనుండి పడద్రోయబడ్డారనడానికి" ప్రకటన 12లో ఏ నిజానికైనా లేక ఊహా జనికమైనదానికైనా తావులేదు.[9] హింసింపబడుతున్న ఆది క్రైస్తవులను బలపరచడమే దాని ఉద్దేశం.

ఆ లేఖనాన్ని సన్నిహితంగా చూడకముందు వ్యతిరేకమైన మరొకదాన్ని మార్గంలో నుండి తొలిగించాలి. యుద్ధ దృశ్యానికి కొంచెం ముందు, మగ శిశువు "దేవుని యొద్దకును ఆయన సింహాసనము నొద్దకును కొనిపోబడెను" (12:5). ఆ మగ శిశువును పరలోకపు గవిని యొద్దకు వెళ్లేవరకు ఘటసర్పము తరుముతూ, ఓటమిని అంగీకరించడానికి వాడు యిష్టపడలేదని కొందరు వ్యాఖ్యానకర్తలు చిత్రించారు. అక్కడ మిఖాయేలు వాని మార్గాన్ని అడ్డగించాడని, అందువలన యుద్ధం వచ్చిందని వారంటారు. ఘటసర్పము తిరిగి భూమిమీదికి తరుమబడ్డాడు. ఈ దృశ్యం 12వ అధ్యాయంతో జత కూడుతుంది, డ్రామాను రక్తి కట్టిస్తుంది, అధ్యాయం మొత్తం మీదనున్న ఉపదేశానికి అది అంత కీడేమీ చేయదు. కాని, సందర్భంలో ఉన్న పలు వివరాలు ఈ విధానంతో సంఘర్షణ పడతాయి.

12:11 ప్రకారం, మొదటిగా (అతి ప్రాముఖ్యమైయ్యింది), "గొఱ్ఱెపిల్ల రక్తము" ద్వారా విజయం సాధింపబడింది. రక్తమును గూర్చి రిమార్కు చేసిన G. R. Beasley-Murrayతో నేను ఏకీభవిస్తున్నా, "ఈ అధ్యాయంలో అతి ప్రాముఖ్యమైన ప్రతిపాదన రక్తము అనేది."[10] లేఖన భాగమంతటిపై వెలుగును విరజిమ్మేది అదే. విజయం రక్తం ద్వారా సంపాదించబడినందునను రక్తము సిలువపై చిందింపబడినందునను, ఆరోహణానికి *ముందుగానే* ఘటసర్పము ఓడింపబడ్డాడు గాని, దాని తరువాత కాదు. కాలక్రమము ప్రకారం ఆలోచిస్తే, శిశువు "కొనిపోబడక" మునుపే ఘటసర్పం "పడద్రోయబడింది."

ఈ ఓటమి యొక్క ఫలితంగా ఘటసర్పమునకును వాని దూతలకును "పరలోకమందు ... స్థలము లేకపోయెను" (8 వ.). దీన్నిబట్టి అపవాది పరలోకాన్ని "తటాలున పైకురికి" పట్టుకునే అవసరం లేనివాడైయున్నట్టు గుప్తం చేయబడింది; కాని, 8వ వచనంవరకు వానికి అక్కడ "స్థలముంది." ఆరోహణమయ్యే శిశువును ఘటసర్పము తరిమిందనే దృశ్యం దీనితో సరిపోదు.

7నుండి 9 వచనాలవరకు జరిగినట్టు చెప్పబడ్డ "యుద్ధం" తెర వెనుక జరిగినదిగా నమ్మడానికి సందర్భం నన్ను నడిపిస్తుంది – క్రీస్తు సిలువపై సంధించిన ఆరు గంటల

ఆత్మసంబంధమైన సంఘర్షణ – అతి కఠినమైన పరీక్షయందే జరిగిపోయింది. యేసు యొక్క సిలువ మరణము తన మహా గొప్ప విజయమౌతుందని అపవాది తలంచి యుండవచ్చు, కాని అదే వాని మహా గొప్ప అపజయముగా మారిపోయింది.

7నుండి 9 వచనాలవరకుగల మన మార్గాన్ని ఛేదించుకొంటూ వెళ్లేటప్పుడు 12:11ను మనస్సులో ఉంచుకో.

**లేఖన భాగం ఏమి చెప్తుతుంది**

"అంతట పరలోకమందు యుద్ధము జరిగెను" అని 7వ వచనం అంటుంది. అయితే ఆ యుద్ధం ఎప్పుడు జరిగిందో ఈ లేఖన భాగం చెప్పలేదు. యేసు సిలువపై ఉన్నప్పుడు యిది జరిగింది అనడాన్ని ఏదియు అడ్డుపెట్టదు.

"మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా" (7బి వ.). మిఖాయేలు ప్రధాన దూత. వాస్తవంగా, క్రొత్త నిబంధనలో ప్రధాన దూతయని పిలువబడిన దూత తానొక్కడే (యూదా 9).[11] "దూతకు" ముందు "ప్రధాన" అంటే "పైనున్న." అంటే అతడు ఉన్నత స్థాయిలోని దూత అనియు, అతని క్రింద దూతలున్నారనియు అర్థమిస్తుంది. అందునుబట్టి "అతని దూతలు" అని 7వ వచనం అంది – అంటే అతని ఆధీనంలో ఉన్న దూతలని అర్థం.

మిఖాయేలు అనే పేరునకు "దేవునివంటివాడెవడు?" అని అర్థం. దానియేలులో మిఖాయేలు దేవుని ప్రజల పట్ల నిలుచువాడైయుండినట్టు చిత్రింపబడ్డాడు (దానియేలు 10:13, 21; 12:1). యూదా 9లో మోషే శరీరమును గూర్చి అతడు అపవాదితో వాదించినట్టు సంక్షిప్త వర్ణన ఉంది. ఆ వివాదంలో ఏమి చోటు చేసికొన్నదో మనం అర్థం చేసికోలేకపోవచ్చు,[12] కాని సాతానుతో సంఘర్షణపడడం మిఖాయేలుకు క్రొత్త ఏమీ కాదని ఆ లేఖనం మనకు తెలుపుతుంది.[13]

"ఆ ఘటసర్పమును దాని దూతలును యుద్ధము చేసిరి" (7సి వ.). ఇది తీక్షణమైన యుద్ధం. ఘటసర్పం యుద్ధం లేకుండ లొంగిపోలేదు (లొంగిపోదు). వారి నిత్య గమ్యం నిశ్చయమైన సంగతి వానికి వాని అనుచరులకు తెలుసు.

ఏదియెలాగున్నా, "వారంత శక్తివంతులు కారు" (8ఎ వ.). మన గత పాఠంలో చెప్పబడినట్టుగా, అపవాది మహా దిట్టయే గాని, వాడు దేవుడు కాడు గదా. వాడు సర్వశక్తుడు, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి కాడు; వాని శక్తి దేవుని శక్తికి సరితూగదు. ప్రత్యేకించి, వాని శక్తి సిలువ శక్తికి సరితూగునది కాదు అని ఈ లేఖన భాగం బోధిస్తుంది. ఇది తిరిగి మనకు 12:11ఎ ని జ్ఞాపకం చేస్తుంది: "వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టి … వాని జయించియున్నారు."

సాతాను యొక్క అపజయాన్ని చర్చించినప్పుడు, "సమస్త వాగ్దానములకు తల్లియైన" ఆదికాండము 3:15ను అనేకమంది రచయితలు తెస్తారు. ప్రకటన 12 [ఆదికాండము] 3:15 మీద బహు తేటగా ఆధారపడియున్నదని William Hendriksen ప్రతిపాదించాడు: "రెండింటిలో అదే పాత్రధారులు కన్పిస్తారని, రెండింటిలో అదే సత్యం బోధింపబడుతుంది."[14] ఆదికాండము 3:15లో, దేవుడు సర్పాన్ని శపించుతూ యిలా

అన్నాడు, “మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమెమీద కొట్టుదువు.” “ఆమె సంతానము” క్రీస్తును సూచిస్తుంది (గలతీయులకు 4:4 చూడు),[15] సర్పము అపవాదికి ప్రతిరూపంగా నిలిచింది (ప్రకటన 12:9 చూడు). క్రీస్తు వాని “తలను” చితుకత్రొక్కును (మరణకరమగు గాయం చేస్తారు) సాతాను కూడ తిరిగి ఆయన “మడిమెను” గాయపరచుతాడు (బాధాకరమైన కాని పై పై గాయం చేస్తాడు). వాగ్దానాన్ని సిలువ ఈ వైపునుండి చూస్తుంటే, యేసు మరణించినప్పుడు (మడిమెను కొట్టును[16]), ఆయన అపవాది శక్తిని అధికారాన్ని (తలను చితుకద్రొక్కడం) లయపరచు తారు. అపవాది యొక్క పతనాన్ని గూర్చి John Stott యిలా రాశాడు,

> దేవుని కుమారుడు అవతరించడంతోనే వాన్ని కూలద్రోయడం ఆరంభమయ్యింది. ఆయన మీద వానికి ఏ విధమైన “పట్టు లేదు” (యోహాను 14:30). [క్రీస్తు] ప్రత్యక్షమగుటలో ఉన్న విదితమైన ఉద్దేశం “అపవాది క్రియలను లయపరచుటకే” (1 యోహాను 3:8). ఆయన మరణ పునరుత్థానాలలో ఆయన దీన్ని ఘనంగా సాధించారు.[17]

“మరణము యొక్క బలముగలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు ...” క్రీస్తు రక్తమాంసములలో పాలివారైనట్లు హెబ్రీ గ్రంథకర్త అన్నాడు (హెబ్రీయులకు 2:14). “ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా” చేయడానికి యేసు చనిపోయారని పౌలు నొక్కి చెప్పాడు (కొలస్సయులకు 2:15; 14వ వచనం చూడు). “ఆయన పరలోకమునకు వెళ్లి దూతలమీదను శక్తులమీదను అధికారము పొందినవాడై దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు” అని పేతురు తెలిపాడు (1 పేతురు 3:22).

యూదులును రోమా అధికారులును నేర్పుగా యేసును చంపించడానికి జతచేసి అపవాది చివరిగా ఆయన మీద పడడానికి పూనుకున్నప్పుడు కడసారి దాడి జరిగింది.[18] సాతాను క్రీస్తును సిలువపై చూచినప్పుడు, తాను జయించినట్టు వాడు భావించి యుండవచ్చు – కాని అపవాది చేయగల మహా ఘోరమైనది వానికి కీడు చేసింది.[19] పిలాతు న్యాయస్థానంలో అపవాది తన తీర్మానాన్ని గెలుచుకునేవాడే, కాని పునరుత్థానంలో దేవుడు తన నిర్ణయాన్ని తిప్పివేశాడు![20]

మన లేఖన భాగానికి తిరిగి వద్దాం. యేసు మరణ, సమాధి, పునరుత్థానాల ఫలితంగా, “పరలోకమందు వారికిక [అపవాదికి వాని దూతలకు] స్థలము లేకపోయెను” (8బి వ.). మనుష్యుడు సృజింపబడక ముందు యుగాలలో తనకున్న ఔన్నత్య స్థితిని అపవాది కోల్పోయాడని దాని అర్థం కాదు. కాని, దుష్టశక్తులు ఓడింపబడి, మానవ జాతిమీద అపవాది అధికారం తగ్గింపబడిందని యిది సింబాలిక్‌గా చెప్పడమైయుంటుంది. Homer Hailey యిలా రాశాడు: “ఈ సంఘర్షణలో, అపవాది ఓడింపబడి, మనుష్యులపై తన దౌర్జన్యపు వశపరచుకొనడంనుండి పడద్రోయబడ్డాడు.”[21]

అపవాది శక్తి తగ్గింపబడిన ఒక ఏరియా ఏమంటే, మోసగించగలవాని సామర్థ్యం: “సర్వలోకమును మోసపరచు ... సాతాను పడద్రోయబడ్డాడు.” అంధకారంలో

మోసగించడం సులభమే – కాని సువార్త ఎక్కడికి వెళ్లిందో అక్కడ అనేకుల హృదయాల్లో నుండి చీకటి పారద్రోలబడింది. నేను యిది వ్రాస్తుండగా, మిథ్యావాదుల గుంపు వేదిక ప్రదర్శన కొరకు సిద్ధపడుతున్నారు. డ్రస్ రిహార్సల్ సమయంలో, చేసే కార్యమేమంటే కొన్ని ఫలితాలకొరకు లైటింగ్‌ను చెక్ చేయడం జరుగుతుంది. లైటింగ్‌లో డిమ్ లైటింగ్ చేయాలంటే కొన్ని ట్రిక్స్ చేయాలి. కాంతివంతమైన లైట్స్ కొన్నిసార్లు విఘాతుకం కలిగిస్తాయి – అలాగే సువార్త ప్రకాశం అపవాది చర్యలకు విఘాతుకం కలిగిస్తాయి.

ఏదియెలాగున్నా, లేఖనమేమంటుందంటే, సాతాను పడద్రోయబడింది ప్రాథమికంగా నేరం మోపే సామర్థ్యానికి సంబంధించి: ఆ విజయం సుగీతమునందు కొనియాడబడుతూ ఉండగా, "*రాత్రింబగళ్లు మన దేవుని యెదుట* మన సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడియున్నాడు … గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు … వానిని జయించియున్నారు" (12:10బి, 11ఎ).

మన గత పాఠంలో, అపవాది మనమీద నేరము మోపువాడనే వాస్తవాన్ని మనం చర్చించినప్పుడు, ఆయన అతనికి చేసినదానిని బట్టియే యోబు దేవుని సేవించుచున్నట్టు నేరం మోపాడని ప్రస్తావించాను. అదేవిధంగా, దేవుని ప్రజలపై వాడు "రాత్రింబగళ్లు" నేరం మోపుతునే ఉంటాడు; వాడు ఎన్నడూ సెలవు కూడ తీసికోడు. నీతిమంతుల లోపాలను ఎత్తి చూపడంలోనే వాడు ఆనందిస్తాడు. అయితే నమ్మకమైనవారికి వ్యతిరేకంగా నేరం మోపడంలో ఉన్న "ముల్లును" సిలువ తొలగించింది.

సంవత్సరాల క్రిందట, పరలోకంలో న్యాయస్థానం దృశ్యాన్ని ఒక సువార్తికుడు ఉదహరించడాన్ని నేను విన్నాను. న్యాయాధిపతియైన దేవుని యెదుట ఒక క్రైస్తవుడు తీర్పుకై నిలిచాడు. వ్యాజ్యెమాడనధికారం పొందిన (లాయర్) అపవాది నిలిచి, అతడు (క్రైస్తవుడు) ఎన్ని విషయాలలో దోషియైయున్నాడో దానికి సంబంధించిన జాబితాను ముందుకు పరిచాడు. అప్పుడు, అతని పక్షంగా వాదించు (లాయర్) యేసు, నిలిచాడు. ఆయన నేరం మోపబడినవాని పక్షాన చేరి, తన చేతులను అతని చుట్టు పెట్టి (కౌగలించుకొని) "ఆ నేరములన్నింటికి అయిన శిక్ష యింతకు ముందే చెల్లింపబడింది. ఈ మనుష్యుని పాపములకొరకు నేను *మరణించాను!*" అని అన్నాడు. అప్పుడు న్యాయాధిపతి తన చేతిలోని సాధనాన్ని మేజామీద కొట్టి "దోషి కాదు" అని తీర్పునిచ్చాడు!

ఈ కథ కల్పితం. అయితే యీలాటి న్యాయస్థానపు రూపచిత్రం లేఖనాల్లో కన్పిస్తుంది. దేవుడు "అందరికి న్యాయాధిపతి" (హెబ్రీయులకు 12:23). మనం పాపం చేసినప్పుడు, "నీతిమంతుడగు యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు" (1 యోహాను 2:1). వాస్తవానికి, క్రొత్త నిబంధన వ్రాయబడుతున్న కాలంలో, "నేరం మోపువాడనే" పదం కోర్టులో యితరులపై ఫిర్యాదు చేయువానిని సూచించేది.[22] మిలిటరీ భాషలో "మిఖాయేలుకు, సాతానుకు మధ్య యుద్ధం జరుగుతున్నట్టు యోహాను చిత్రించినా, అది ప్రధానంగా, వ్యతిరేకించే కౌన్సిల్ మధ్య జరిగే చట్టపరమైన యుద్ధమేనని" J. B. Caird వ్రాశాడు. చట్టపరమైన యుద్ధానికి "ప్రతిఫలం వారిలో ఒకడు చట్టపరమైన వృత్తినుండి తొలిగించబడ్డాడు" అని అతడన్నాడు.[23] J. W. Roberts ఫలితాలను ఆలాటి పదాలతోను సంగ్రహం చేశాడు: "పరలోకపు న్యాయస్థానంలో ప్రాక్టీస్ చేయడానికి

వ్యాజ్యెం చేసే న్యాయవాది తన హక్కును కోల్పోయాడు."[24]

మన సహోదరులమీద నేరం మోపే సామర్థ్యాన్ని సాతాను కోల్పోయినదానికి రోమా 8 బహు నాణ్యమైన వ్యాఖ్యానమైయుంది:

> కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు.
> ... దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధియెవడు? తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు తనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? దేవునిచేత ఏర్పరచబడినవారి మీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే; శిక్ష విధించు వాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే; అంతేకాదు, మృతులలోనుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే (1, 31–34 వచనాలు).

CEV 33, 34 వచనాలను యిలా తర్జుమా చేస్తుంది (నేను బ్రాకెట్స్‌లో చేర్చిన మాటలు కాక): "తాను ఏర్పరచుకొన్నవారు తనకు అంగీకారమేయని దేవుడు సెలవిచ్చినట్టయితే, ఎవడైనా [అపవాదితో చేర్చి] వారిమీద నేరాలు మోపగలరా? లేక ఎవరేని [సాతానుతో చేర్చి] వారికి శిక్ష విధింపగలరా? నిజంగా లేదు! క్రీస్తు ... దేవుని కుడిపార్శ్వమున ఉండి, మన కొరకు మాట్లాడు ఆయనతో మాట్లాడుతున్నారు." Robert Mounce అన్నట్టు, "నీతిమంతులకు వ్యతిరేకంగా అపవాది నేరారోపణలు రాత్రింబగళ్లు కొనసాగుతాయి. కాని క్రీస్తు మరణం యొక్క సద్గుణాన్ని బట్టి దేవునిచే ఏర్పరచబడినవారి మీద విజయవంతంగా నేరం మోపలేకున్నాడు (రోమా 8:33–34)."[25] "విజయవంతంగా" అనే మాటను గుర్తించు. ఓ, ఔను, అపవాది నమ్మకమైనవారిమీద యింకను నేరస్థాపన చేస్తాడు, కాని "తన ప్రజలకు వ్యతిరేకంగా చేసే నేరారోపణలను దేవుడు యికను ఏ మాత్రం వినడు ఎందుకంటె అవి క్షమించబడ్డాయి"[26] యేసు యొక్క మరణం "సాతాను నోరును మూయించింది!" అని Ellison సంగ్రహంగా చెప్పాడు![27]

సాతాను యొక్క ఆత్మసంబంధమైన "బహిష్కరణ" 9వ వచనంలో సింబాలిక్‌గా చెప్పబడింది: "కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి."[28] (పేజీ 188 చూడు.)

సాతాను ఓడింపబడ్డాడు. అంటే వాడు యికను చురుకుగా ఉండడని దాని భావం కాదు. చేయవలసిన యుద్ధాలు యికను ఏవీ లేవని దాని అర్థం కాదు. దాని అర్థమేమంటే ఓడింపబడినవానితో మనం పోట్లాడుతున్నామని. "క్రైస్తవులు విజయం దిశగా పని చేయడం లేదు, కాని యింతకు ముందుగనే సాధించిన విజయంనుండి పని చేస్తున్నారు"![29]

## అపవాది ఓటమికి హేతువు (12:10-12)

10నుండి 12 వచనాలవరకు అపవాది ఓటమిని పండుగగా భావిస్తుంది. యోహాను యిలా వ్రాశాడు, "ఒక గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని"

(10ఎ వ.). ఈ "గొప్ప స్వరము" పరలోకపు పల్లవినుండి వచ్చింది.[30]

**విజయము యొక్క ఫలములు**

విజయము యొక్క ఫలితాలను ఆ స్వరము మొదటిగా ప్రకటించింది: "ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవునివాయెను; ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను" (10బి వ.). "రక్షణయు," "శక్తియు," "రాజ్యమును," మరియు "అధికారమును" అనేవి ఊహింపబడిన క్రీస్తు యొక్క భవిష్యత్ భూపాలనను సూచించేవి గాక, ప్రభువైన యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానముల వెనువెంట వచ్చిన ఫలితములై ఉన్నాయి. ఆయన మరణము రక్షణను సాధ్యం చేసింది (రోమా 5:9; మార్కు 16:15, 16 చూడు). క్రీస్తు మృతులలోనుండి లేచిన తరువాత "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" అని చెప్పారు (మత్తయి 28:18). పునరుత్థానం తరువాత తొలి పెంతెకొస్తు దినాన, క్రీస్తు రాజ్యము శక్తితో వచ్చింది (మార్కు 9:1; అపొస్తలుల కార్యములు 1:8; 2:1, 4); ఆయన సంఘం స్థాపించబడింది. ఈ సత్యాలను ఎరుగుతూ పెరిగిన మనకు అంత పట్టింపుగా ఉండవు కాని, నిరంతరం ఆనందించడానికి అవి తగిన హేతువులై ఉన్నాయి!

**విజయానికి మూలం (11, 12ఎ వచనాలు)**

ఈ భాగానికి కీలకమైన 11వ వచనానికి యిది మనలను తెస్తుంది. విజయానికి ప్రాథమిక మూలాన్ని 11వ వచనం ప్రస్తావిస్తుంది, ప్లస్ రెండవ మూలాన్ని కూడ: "[నేరం మోపబడిన సహోదరులు] వారు గొఱ్ఱెపిల్ల రక్తమునుబట్టియు, తామిచ్చిన సాక్ష్యమునుబట్టియు వానిని [సాతానును] జయించియున్నారు గాని, మరణమువరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు" (11 వ.). "జయించినవారు" అనే మాటకు "ఒకరిపై విజయం సాధించినవారని" అర్థం,[31] "గొఱ్ఱెపిల్ల రక్తము" అనేది "దేవుని గొఱ్ఱెపిల్ల యొక్క విమోచనాబలికి సంక్షిప్త అభివ్యక్తీకరణ."[32]

మిఖాయేలు గొప్ప యుద్ధ శూరుడైనందున విజయం సాధించబడిందని ఈ లేఖన భాగం అనడం లేదు. తమ సొంత శక్తిచేతను, బలముచేతను క్రైస్తవులు సాతానును "జయించినట్టు" ఈ లేఖనం ఉపదేశించడం లేదు.

> ... వారి అధిక సంఖ్యను బట్టి వారు గెలుపొందలేదు. అనేకుల మధ్య వారు కొద్దిమందే. ... పరిశుద్ధులు తమ ఐశ్వర్యాన్ని బట్టి లేదా సాంఘీకమైన వారి ఉన్నత స్థితిని బట్టి గెలుపొందలేదు. వీటిలో దేనిని వారు కలిగియుండలేదు. వారు తమ పలుకుబడిని బట్టి గెలుపొందలేదు. ... చెరసాల యొక్క చీకటి బిలములోనుండి తప్పించుకునే, హింసనుండి, మరణంనుండి తమ్మును రక్షించుకునే పలుకుబడి వారికి లేదు.[33]

అయితే, వారి విజయానికి ప్రాథమిక మూలము "గొఱ్ఱెపిల్ల రక్తము." ఘటసర్పము భూమిమీదికి పడద్రోయబడిన Brian's డ్రాయింగును జాగ్రత్తగా చూస్తుంటే, మేఘముల మీద సిలువ యొక్క నీడను నీవు చూస్తావు.

ఇటీవల, "నవీన మానవునికి ఇష్టము లేదని" కొన్ని మతశాఖలు తమ పాటల పుస్తకంలోనుండి "రక్తము" అనే పదాన్ని తొలిగించారు. అయినప్పటికి, మన రక్షణ క్రీస్తు రక్తము ద్వారానే సాధ్యమౌతుందని బైబిలు యింకా బోధిస్తునే ఉంది.

> నిత్యుడగు ఆత్మ ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తు యొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును (హెబ్రీయులకు 9:14).

> పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారములవంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా (1 పేతురు 1:18, 19).

> మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను విడిపించినవానికి (ప్రకటన 1:6ఎ).

మనం ప్రభువునందు నమ్మికయుంచి ఆయన నామమందు బాప్తిస్మం (ముంచడం) పొందినప్పుడు, యేసు రక్తము మన పాపములను కడిగివేస్తుంది (ప్రకటన 7:14; అపొస్తలుల కార్యములు 22:16). అప్పుడు ఆయన వాక్యపు వెలుగులో మనం నడిచిపోతూ ఉంటాం, ఆయన రక్తము మనలను కడుగుతునే ఉంటుంది (1 యోహాను 1:7).

ప్రతి సంవత్సరము, లక్షలాది మంది గుండె పోటుతో మరణిస్తున్నట్టు చెప్పబడుతుంది. వీటిలో నిజంగా ఎక్కువ "రక్తపు పోటే" కారణం. ఏదో ఒక కారణాన్ని బట్టి, రక్తం గుండె, కిడ్నీలు, ఊపిరితిత్తులు, లేదా మెదడులోనికి వెళ్లలేకపోతుంది. ప్రధానమైన ఈ అవయవాలకు రక్తం సరిగా ప్రవహించాలి లేకుంటే చస్తాం. అలాగే, ఆయనతో మనం నిరంతరం జీవించాలంటే, ఆయన రక్తము మన ఆత్మను కడుగుతూ ఉండాలి![34] కల్వరి అపవాదికి చావుదెబ్బయే కావచ్చు గాని అది మనకు జీవపు ఊటయై ఉంది.[35]

యేసు రక్తంచేత రక్షింపబడడమంటే నీవు గ్రహించినప్పుడు, ఈ క్రింది మాటలు ప్రత్యేకమైన భావాన్ని చూరగొంటాయి:

> నా పాపము – ఓ మహిమాయుక్తమైన ఈ ఆలోచనా ఆనందం –
> నా పాపము, కొద్దిగా కాదు సంపూర్ణంగా,
> సిలువకు మేకులతో కొట్టబడింది, నేనికదాన్ని భరించను:
> ప్రభుని స్తుతించుము, ప్రభుని స్తుతించుము, ఓ నా ఆత్మ![36]

11వ వచనము విజయానికి రెండవ మూలాన్ని కూడ యిస్తుంది: విధేయత ద్వారా సిలువను సద్వినియోగం చేసికొనడం.[37] యేసు అందరి కొరకు మరణించారు (2 కొరింథీయులకు 5:15; తీతు 2:11), కాని అందరును రక్షింపబడరు (మత్తయి 7:13, 14). ప్రభువు రక్తంచే అందుబాటులోనికి తేబడిన రక్షణను ప్రతి వ్యక్తి అవకాశంగా తీసికోవలసి ఉంటుంది.

11వ వచనంలో నమ్మకమైన క్రైస్తవుల రెండు విషయాలు ప్రస్తావించబడ్డాయి:

(1) క్రీస్తుకు చేసిన సమర్పణ విషయంలో వారు నమ్మకస్థులైయున్నారు: "... తామిచ్చిన సాక్ష్యమునుబట్టియు వానిని జయించియున్నారు" (11ఎ, బి వ.). యేసును ప్రకటించడంలో వారు నమ్మకమైనవారుగా నిలిచారు. "అపవాది ద్వేషించే కథలన్నిటిలో, [అత్యధికంగా], వాడు సువార్తను ద్వేషిస్తాడు. వానికి వెర్రెక్కించే సందేశంలో యేసును గూర్చి మాట్లాడుకుంటుంటే, వానికి అత్యధికమైన వెర్రి పుట్టుతుంది."[38] దీనికి తోడు, యేసు కొరకు జీవించడంలో వారు నమ్మకమైనవారు. "ఘటసర్పముచే రూపుదిద్దబడిన లోకంలో క్రీస్తు స్వరూపంలోనికి దిద్దబడే జీవితాలు జీవించ వారు కృషి చేస్తారు."[39]

(2) ప్రాణ హానిచేత భయపెట్టబడినా వారు నమ్మకంగా ఉన్నారు: "మరణమువరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు" (11సి వ.). యేసు తన శిష్యులకు యిలా తెలియజేశారు, "తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తమును సువార్త నిమిత్తమును తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని రక్షించుకొనును" (మార్కు 8:35; యోహాను 12:24, 25 చూడు). యోహాను యొక్కయు ప్రభువైన యేసు యొక్కయు మాటలలోని భావాన్ని పౌలు తన జీవితంగా ప్రదర్శించాడు. తన స్నేహితులతో మాట్లాడుతూ అతడిలా అన్నాడు,

> దేవుని కృపా సువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగును, నేను ప్రభువైన యేసువలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నాకెంత మాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుట లేదు (అపొస్తలుల కార్యములు 20:24).

> ... నేనైతే ప్రభువైన యేసు నామము నిమిత్తము ... బంధింపబడుటకు మాత్రమే గాక చనిపోవుటకును సిద్ధముగా ఉన్నానని చెప్పెను (అపొస్తలుల కార్యములు 21:13).

ఆది క్రైస్తవుల నమ్మకత్వాన్ని గూర్చి Clovis Chappell యిది చెప్పాడు:

> వారు విజయం సాధించారు ఎందుకంటె విజయం కొరకైన వెలను వారు చెల్లించారు. వారి గెలిచారు ఎందుకంటె వారు దానికై బేరమాడలేదు. షరత్తుల విషయంలో వారు ఫిర్యాదు చేయలేదు ... దాని వెల విషయంలో స్వల్పములకు పట్టుదల చేయలేదు ... వారు జయించారు ఎందుకంటె విజయాన్ని వారు ఎంత విలువైనదిగా ఎంచారంటే దాన్ని పొందడానికి గాని దేనినైనా కడకు వారి ప్రాణాలనైనా అర్పించడానికి వారు యిష్టపడ్డారు.[40]

"హతసాక్ష్యాన్ని పరిశుద్ధులు ప్రేమించినట్టు మన లేఖన భాగం చెప్పలేదు. వారు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు అని అది చెప్పింది. వారు మరణాన్ని ఎలా దృష్టించారనేది యిక్కడ చర్చ కాదు, కాని వారి జీవితాలను వారెలా చూచారనేదే!"[41] తమ విశ్వాసం నిమిత్తం కొందరు చనిపోయారు కొందరు చనిపోలేదు, అయితే వారందరు "హతసాక్ష్యపు స్పిరిట్" కలవారైయున్నారు:[42] తాము నమ్మినదాని కొరకు వారు చావ సిద్ధమైయున్నారు. వారు తమ ప్రాధాన్యతలను నిర్ణయించుకున్నందున – వారిని చంపినప్పుడు – అపవాది వారిని ఓడించి జయించినట్టు కన్పించిన ప్రతి క్షణం వాని అపజయమును మరియు వీరి విజయమునైయుంది.[43]

“అందుచేత పరలోకమా, పరలోకనివాసులారా,[44] ఉత్సహించుడి” అని ఆ స్వరం అంటుంది (12ఎ వ.). లోకాన్ని అంతకు ముందే విడిచిన క్రైస్తవులకు ఈ మాటలు పలికియుండవచ్చు. వారు ఉత్సహించవచ్చు ఎందుకంటె వారు రక్తంచేత రక్షించబడ్డారు, మరి యింకా ఎందుకంటే ఘటసర్పం యొక్క బారినుండి వారు క్షేమంగా ఉన్నారు.

## అపవాది ఓటమి యొక్క ఫలితాలు (12:12బి)

విజయ గీతము 12వ వచనపు అంతంలో కొనసాగింది. అయితే నేను దాన్ని ఒంటరిగా చేశాను ఎందుకంటె అపవాది ఓటమి యొక్క బాధాకరమైన ఫలితాన్ని గూర్చి మాట్లాడుతుంది. వాని ఓటమి ఉత్సహించుటకు హేతువు మాత్రమే గాక; దుఃఖానికి కూడ కారణమౌతుంది. ఘటసర్పము ఓడింపబడ్డాడే గాని నాశనం చేయబడలేదు. మరియు ఓడింపబడిన ఘటసర్పము సంతోషములేని ఘటసర్పమై యుంటుంది. ప్రేలుడు జరిగే పాయింటువరకు వాని ఆగ్రహం వృద్ధిపొందింది. ఎవరో ఒకరిమీద – ఎవరిమీదనైనా తన ఉగ్రతను కనుపరచాలని వాడు సిద్ధంగా ఉన్నాడు.

గనుక ఆ స్వరము యిలా హెచ్చరించింది, “భూమీ, సముద్రమా, మీకు శ్రమ; అపవాది తనకు సమయము కొంచెమేనని తెలిసికొని బహు క్రోధముగలవాడై మీయొద్దకు దిగి వచ్చియున్నాడు అని చెప్పెను” (12బి వ.). “భూమి, సముద్రము” అనేవి సాతాను అధికారంలో ఉన్నవిగా సూచింపబడ్డాయి.[45] “భూమిమీదను సముద్రముమీదను వశించువారు వ్యాకులత చెంద హేతువుంది. ఎందుకంటె అపవాది వారి క్షేమాన్ని గూర్చి యోచింపక తన స్వప్రయోజనం కొరకు వారిని వాడుకుంటాడు.”[46]

ఘటసర్పము యొక్క “బహు క్రోధమునకు” ఒక కారణమేమంటే, “తనకు సమయము కొంచెమే అని” తెలిసికొంటాడు (12:12సి). “వాని దినాలు లెక్కింపబడ్డాయి.”[47] తన కొరకు వేచియున్న గతి తానెరుగు (20:10). ఈ మధ్య కాలంలో, ప్రభువును వెంబడించేవారికి ఎంత బాధ ఎంతటి శ్రమ కలిగించ వీలౌతుందో అంతటితో వారిని వేదించ సమకట్టియున్నాడు.

గాయపడిన జంతువులు సమీపంలో ఉంటే, వాటి విషయమై జాగ్రత్తగా ఉండమని చిన్నప్పుడు నేను సలహా పొందాను. గాయపరచబడిన జంతువు ఎవనిమీదనైనా దేనిమీదనైనా పడజూస్తుంది. అధ్యాయం 12 చివరిలో, మహా ఘటసర్పము గాయపరచ బడిన ఒక జంతువువంటిది. అది మరి ఎక్కువ అపాయకరంగా ఉంటుంది. Leon Morris యిలా రాశాడు, “సాతాను మహా బలవంతుడైనందువలన పరిశుద్ధులకు బాధలు కలుగలేదు, కాని వాడు కొట్టబడినందున వచ్చాయి.”[48] దేవుని ప్రజల పట్ల వాని హాని చేయు తలంపులు, కార్యాలు “జయింపబడిన శత్రువు యొక్క చివరి తీవ్ర వణికింపులై ఉన్నాయి.”[49]

అపవాది ఎందుకు ఉగ్రుడైయున్నాడు, క్రైస్తవులను లయపరచడానికి ఎందుకు పూనుకున్నాడో యిదంతా వివరిస్తుంది. 12వ అధ్యాయం మీద మిగిలిన కథ తరువాత (చివరి) పాఠంలో చెప్పబడుతుంది.

## ముగింపు

అపవాది తలను ప్రభువైన యేసు మడిమెక్రింద చితుకద్రొక్కించిన దేవుడు "సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును" (రోమా 16:20). 11వ వచనములోనివారివలె, నీవు కూడ వెల చెల్లించడానికి యిష్టపడినట్టయితే, క్రీస్తుయేసు ద్వారా దేవుడు నీకు విజయం ప్రసాదిస్తాడు.

ఆంగ్ల కట్టుకథలలో బహు ఎరుకైన కింగ్ ఆర్థర్ ఒకటి. అతనికి ఒక పెద్ద గుండ్రని మేజా (రౌండు టేబుల్) ఉందట, ప్రత్యేకించిన తన సైనికులతో అక్కడ మంతనాలు జరుపుతాడట. అతడు వాని యోధులకు యిచ్చిన ఒక ఆజ్ఞ ఏమంటే దేశాన్ని భయభ్రాంతులు చేస్తున్న నిప్పులు కక్కే ఘటసర్పాలను సంహరించమన్నాడట. ఆ కట్టుకథలో, పలువురు యోధులు "ఘటసర్ప సంహారకులుగా" పేరు గాంచారట. ఆలాటి "ఘటసర్ప సంహారకులుగా" నీవు నేను ఎన్నడూ అమరులము కాము; కాని, 12వ అధ్యాయంలో, "యిచ్చిన సాక్ష్యమునుబట్టియు," "మరణమువరకు" ప్రాణములను ప్రేమింపక ఉండుటనుబట్టియు "ఎఱ్ఱని మహా ఘటసర్పాన్ని" ఓడించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాం.

మరోసారి, యిది స్వపరీక్ష సమయం. మనలను మనమే ఈ ప్రశ్నలను అడుగుకొందము: "వాక్యమును ప్రకటించుటలో నమ్మకంగా ఉన్నామా?"; "వాక్యం ప్రకారం జీవించడంలో నమ్మకంగా ఉన్నామా?"; "మన జీవిత ప్రాధాన్యతలను మనం నిర్ణయించుకున్నామా?"; "మన విశ్వాసము కొరకు చనిపోవ సిద్ధంగా ఉన్నామా?"[50]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

"పరలోకములో యుద్ధము" అనే పేరును సాధారణంగా పెట్టవచ్చు. దీనికి కొంచెం చేర్చి Myer Pearlman యిలా అన్నాడు, "పరలోకమందు యుద్ధము – భూమిమీద అయ్యో." మరొక అవకాశమున్న పేరు "విజయ రహస్యం." Albert Baldinger "పరిశుద్ధమైన యుద్ధము" అని పేరు పెట్టాడు. నీవు ఈ విధానాన్ని వినియోగిస్తున్నట్టయితే, 12వ అధ్యాయంలోని యుద్ధానికిని భూమిమీద జరిగే "హోలి వార్స్‌కును" గల తారతమ్యాలతో నీవు ఆరంభింపవచ్చు.

దీనికి సప్లిమెంటరీ ప్రసంగం రక్తం ద్వారా రక్షణగా ఉండవచ్చు. ఆరంభంనుండి దేవుని సంకల్పంలో, రక్తము యొక్క స్థానాన్ని గుర్తింపజేయడం. సిలువపై క్రీస్తు మన కొరకు ఏమి చేశారు. ఆ రక్తంవలన మనమెట్లు మేలు పొందుతాం. వీలయ్యే పేరు – "సిలువ మార్గము యింటికి నడిపిస్తుంది." నీవు ఈ ఐడియాను ఉపయోగించినట్టయితే, క్రీస్తు రక్తము బాప్తిస్మమునకు, ప్రభురాత్రి భోజనానికిని, సంఘానికిని ఉన్న సంబంధాన్ని తెలుపు.

## సూచనలు

[1]Paul Lee Tan, *Encyclopedia of 7700 Illustrations* (Rockville, Md.: Assurance Publishers, 1979), 1574నుండి ఈ ఉదాహరణ సేకరింపబడింది. [2]1, 3 వచనాల్లో "పరలోకము" అనేది ఆకాశాన్ని సూచించినట్టు గత పాఠంలో అనుకున్నాం. 7నుండి 9వరకు "పరలోకము" దేవుని ప్రత్యేకమైన నివాస స్థలాన్ని సూచిస్తుంది. అయినా యిది సింబాలిజం అని గుర్తుంచుకో. [3]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 238నుండి సేకరింపబడింది. [4]H. L. Ellison, *1 Peter-Revelation,* Scripture Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 67. [5]John Milton 1608-74లో జీవించిన ఒక ఆంగ్ల పద్య కావ్య కర్త. *Paradise Lost* అనేది (1667లో వ్రాయబడిన) అతని ఖ్యాతిగల కావ్యం. [6]Ellison, 67. [7]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 172-73. [8]అపవాది ఆరిజిన్ అంటూ Lucifer అనేదాన్ని అనేకులు జాబితాలో చేర్చారు (యెషయా 14:12; KJV), ఈ లేఖన భాగం బబులోను రాజును గూర్చి మాట్లాడుతుందని సందర్భం మాట్లాడినా వారు లక్ష్యపెట్టరు (యెషయా 14:4 చూడు; KJV). బబులోను రాజుకు వర్తింపజేయడానికి ఈ లేఖనం అధిగమించిందని, "ఆ రాజును సాతానుకు పోలికగా ఉపయోగించినట్టు కొందరంటారు." పద్యపు భాషను వారు అలక్ష్యం చేస్తారు. అపవాది పరిశుద్ధాత్మ మనస్సులో ఉన్నట్టు సందర్భం ఏ విధంగాను సూచించదు. తరచుగా ఈ జాబితాకు చేర్చబడే లేఖనం లూకా 10:18. [9]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse),* The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 102. [10]G. R. Beasley-Murray, *The Book of Revelation,* The New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 203.

[11]ప్రధాన దూతకు మరొక రెఫరెన్సు 1 థెస్సలొనీకయులకు 4:16, అయితే పేరుతో ప్రధాన దూత సూచింపబడలేదు. ఇది మిఖాయేలును సూచిస్తున్నట్టు కొందరు తలంచుతారు. [12]యూదా 9వ వచనం యూదాలో బహు కష్టమైన వచనం. మోషే శరీరం పాతిపెట్ట బడడాన్ని ద్వితీయోపదేశకాండము 34:6లో చూస్తాం, అయితే అక్కడ మిఖాయేలును గూర్చిగాని, అపవాదిని గూర్చిగాని ఏమియు చెప్పబడలేదు. దైవప్రేరేపితం కాని రచనలనుండి యూదా మూలం వచ్చినట్టు చెప్ప ప్రయత్నాలు జరిగాయి, యూదా యొక్క మూలం దేవుని ఆత్మ. యూదా 9నుండి మిఖాయేలుకును అపవాదికిని మధ్య వాదం జరిగినట్టు సూచింపబడినా, అపవాదితో మాట్లాడే సమయంలో కూడ మిఖాయేలు మాటలు తగ్గించబడినట్టు తెలిసికొంటాం. [13]"మిఖాయేలే ఎందుకు యింకెవరైనా, యేసైనా కావచ్చు కదా?" అని కొందరు అడుగుతారు. అలాటివి మనలను కలతపరచకూడదు. ఇది *సింబాలిజం*, మంచి చెడ్డల మధ్య జరిగే పోరును చిత్రిస్తుంది. [14]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 165. [15]"ఆమె సంతానము" అనేది హవ్వ సంతానాన్ని సూచించియుండవచ్చు కాని, ఏక వచనం లేఖనంలో యోగ్యతనిస్తుంది: "He." అందువలన, "ఆమె సంతానము" అనేది ఆమెనుండి వచ్చు ఒక్కనిని మాత్రమే సూచిస్తుంది. ప్రత్యేకించి, అది యేసును సూచిస్తుంది. [16]సిలువపై క్రీస్తు మరణము "మడిమెను" కొట్టుటయేనని ఆయన పునరుత్థానము రుజువు చేస్తుంది. [17]John R. W. Stott, *The Letters of John,* rev. ed., Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 142. తన ప్రతిపాదనకు సపోర్టుగా Stott యోహాను 12:23, 27, 31, 32; 16:11లను ఉపయోగించాడు. ప్రభువైన యేసు పరిచర్య కాలంలో సాతాను "పరలోకము నుండి" పడవేయబడడాన్ని గూర్చి లూకా 10:18 సూచిస్తుంది. రెంటిలోను ఒక భాషా ప్రయోగం ఉన్నందున లూకా 10:18ను తరచుగా ప్రకటన 12:7–10తో కలిపి చెప్పడం జరుగుతుంది. కాని సందర్భం మానవాళిపై సాతాను బలమును తగ్గించడం శిష్యులు దయ్యములను వెళ్లగొట్టడం వల్ల విదితమౌతుంది. ప్రకటన 20:1–3 సాతాను "బంధింపబడడానికి" సంబంధించి లూకా 10:18 తరువాత చర్చించబడుతుంది. [18]Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis, Mo.: Concordia Publishing House, 1976), 87నుండి ఈ వాక్యంలో మొదటి భాగం సేకరింపబడింది. [19]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 62నుండి ఈ చివరి వాక్యము సేకరించబడింది. [20]Roberts, 102నుండి ఈ వాక్యం సేకరింపబడింది.

[21]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.:

Baker Book House, 1979), 273. [22]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 83 చూడు. [23]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 155. [24]Roberts, 102. [25]Mounce, 243. [26]Beasley-Murray, 202. [27]Ellison, 67. [28]ఈ వచనం మీద కామెంట్స్ కొరకు గత పాఠాన్ని చూడు. ఉపయోగించిన పదాలతో సహా. [29]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 157. [30]10వ వచనంలో ("our") "మన" అనే పదం ఉపయోగింపబడింది; యోహాను *బహువచనంలో* స్వరాలను విన్నాడు.

[31]జయించు అనేది *nike* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. "Victory" గెలుపు జయము. "మనం జయించాం దేవునికి స్తోత్రం" అని "ప్రకటన 1లో" కన్పించే *nikao* అనే క్రియా పదం మీద నోట్సు చూడు. [32]Beasley-Murray, 203. [33]Clovis G. Chappell, *Sermons From Revelation* (New York: Abingdon Press, 1943), 177. [34]John Stacy, *Preaching Through Revelation* (Winona, Miss.: J. C. Choate Publications, 1983), 116నుండి ఈ ఉదాహరణ సేకరించబడింది. [35]Myer Pearlman, *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* (Springfield, Mo.: Gospel Publishing House, 1941), 106నుండి ఈ వాక్యం సేకరించబడింది. [36]H. G. Spafford, "It Is Well With My Soul," *Songs of the Church,* ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1977). [37]12:17 చూడు. రక్షింపబడినవారు "దేవుని ఆజ్ఞలను గైకొనుచున్నట్లు" ప్రస్తావించుతుంది. [38]Jim McGuiggan, The *Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 177. [39]M. Robert Mulholland, Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland, Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 222. [40]Chappell, 179.

[41]McGuiggan, 180. [42]Hailey, 276. [43]Philip E. Hughes, *The Book of the Revelation: A Commentary* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1990), 140నుండి ఈ వాక్యంలో ఈ భాగం సేకరించబడింది. [44]ప్రకటనలో "heavens" అని బహువచనం ఈ ఒక్కటి మాత్రమే. ఇక్కడ బహువచనం ఎందుకు ఉపయోగింపబడిందో ఎవరికి తెలియదు. తక్కిన ప్రతిచోట ఏకవచనమే ఉపయోగింపబడింది. వివరం ప్రాముఖ్యమయ్యింది కాకపోవచ్చు. [45]ఈ సందర్భంలో, భూమి మనం నివసించే గ్రహమైయుంది (12:16 చూడు). [46]McGuiggan, 181. [47]Beasley-Murray, 202. "కొంచెము కాలమే ఉన్నదని" అనే మాటలు క్రైస్తవులను ప్రోత్సహించుటకు అయ్యుండవచ్చు: అపవాది వారిని "కొద్ది కాలం" మాత్రమే బాధించగలడు. [48]Morris, 158. [49]T. F. Glasson, *The Revelation of John,* The Cambridge Bible Commentary on the New English Bible Series (Cambridge, England: Cambridge University Press, 1965), 75. [50]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, ప్రతి శ్రోత తన్నుతాను పరీక్షించుకొనునట్లును ప్రభువుతో తన సంబంధాన్ని మెరుగుపరచుకొనడానికి ఏమి చేయవలసిందో దాన్ని చేయడానికి ప్రోత్సహించు.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. మానవ సృష్టికి ముందు సాతాను పడిపోయినట్టు 12:7-12 ఉపదేశించలేదని ఈ పాఠం ఎందుకు పట్టు పట్టింది? ఈ తీర్మానంతో నీవు ఏకీభవిస్తావా, ఏకీభవించవా?
2. సాతాను ఆరంభాన్ని గూర్చి బైబిలు ఏమి చెప్తుతుంది? దీనికంటె ఎక్కువ మనం తెలిసికోగోరవచ్చు, మనం తెలిసికోవలసినదంతా యింతేనా?
3. ఈ పాఠం ప్రకారం, 7నుండి 9వరకు గల వచనాల్లోని యుద్ధం ఎప్పుడు జరిగి యుండవచ్చు?
4. మన పాఠంలో ప్రస్తావించబడిన మిఖాయేలును గూర్చి బైబిలు ఏమి బోధిస్తుంది?
5. ఆదికాండము 3:15లో యివ్వబడిన వాగ్దానము దాని నెరవేర్పును చర్చించు.
6. క్రీస్తు సిలువపై మరణించినప్పుడు, సాతాను ఓడింపబడ్డాడని ఉపదేశించే లేఖనాలను పేర్కొను.
7. మానవ జాతి పీకలమీద అపవాదికున్న పట్టును సిలువ ఎలా విరుగగొట్టింది? సాతాను మనుష్యులను మోసగించడాన్ని అది ఎలా అంతం చేసింది? నమ్మకంగా దేవుని వెంబడించేవారిపై నేరం మోపకుండ అది ఎలా నిలుపు చేసింది?
8. "రక్షణ," "శక్తి," "రాజ్యము," మరియు "అధికారము" అనే 10వ వచనంలోని పదాలను చర్చించు.
9. యేసు రక్తముచే మనం రక్షింపబడ్డామని ఉపదేశించే లేఖనాలను పేర్కొనుము. క్రీస్తు సిలువపై నీ కొరకు చేసినదానిని నీవు అభినందిస్తావా?
10. అపవాదిని ఓడించడంలో కొనసాగే మానవ పాత్రను చర్చించు: "తామిచ్చిన సాక్ష్యమును బట్టియు" "మరణమువరకు వారు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు" అనేవాటిని వివరించు.
11. తన ఓటమిపట్ల సాతాను యొక్క ప్రతిచర్య ఏమి? వానికి "బహు క్రోధము" కలగడానికి హేతువేమి?
12. గాయపరచబడిన జంతువును గూర్చి ఈ పాఠం ప్రస్తావించింది. అలాటి జంతువుతో నీవు ఏ అనుభవమైనా కలిగియున్నావా? ఈ ఉదాహరణ అపవాదికి ఎలా వర్తిస్తుంది?



**మిఖాయేలు మహా ఘటసర్పాన్ని భూమిమీదికి పడద్రోయుట**
**(12:7–9)**